# 0102

**SET**

Total No. of Questions - **16**

Total No. of Printed Pages -

**Regd. No.** | | | | | | | | | | |

## Part - II

# TELUGU, Paper - I

## (Second Language)

# మాదిరి ప్రశ్నాపత్రం

(విద్యా సంవత్సరం 2021–22 కు మాత్రమే)

***Time :* 3 Hours** ***Max. Marks :* 100**

**సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.**

**I.** ఈ కింది పద్యాలలో **ఒకదానికి** పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. (1×6=6)

1. హర్తకుగాదు గోచర .................. మానుటొప్పగున్
2. ఏమి తపంబు సేసెనొకొ ................ లెంతవారలున్
3. ధనపతితో దరిద్రునకు ......................... దానొడగూడ నేర్చునే

**II.** ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. 'విద్యాలక్ష్యం' పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి?
2. 'నా పేరు ప్రజాకోటి' కవితలో దాశరథి అందించిన సందేశాన్ని తెలియజేయండి?
3. 'అచలం' పాఠ్య సారాంశాన్ని వివరించండి.

**III.** ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. 'బతుకమ్మ' పండుగ వెనుక ఉన్న ఆచార సంప్రదాయాలను వివరించండి.
2. 'తెలంగాణా జాతీయాలు' పాఠ్యాంశంలోని ఏవేని ఐదు జాతీయాలను సోదాహరణంగా వివరించండి.
3. ప్రాచీన సాహిత్యంలోని మానవతావాదాన్ని వివరించండి?

**IV.** ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (2×4=8)

1. 'గొల్ల రామవ్వ' కథ ఇతివృత్తాన్ని పరిచయం చేయండి.
2. స్నేహలతాదేవి ఎదుర్కొన్న సమస్యల్ని చర్చించండి.
3. గొల్ల రామవ్వ ఉద్యమకారుడిని ఏవిధంగా రక్షించింది?
4. పాతిమా గొప్ప మనసును వివరించండి.
5. 'ఇన్సానియత్' కథ ఆధారంగా హిందూముస్లిం మతస్థుల మధ్య నెలకొన్న ఆత్మీయఅనుబంధాలను చర్చించండి.

**V.** ఈ కిందివానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2×3=6)

1. నారాజ్యభోగంబులు నీవుననుభవింపనర్హుండ
2. గోవింద దర్శనోత్సాహియగుచు
3. గర్వము మానుటొప్పగున్
4. సోహమే తన సొమ్మయా
5. ఘర్షణలో ఏనాటికి హర్షం లభియింపబోదు

**VI.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. 'కల్పిత పక్షి'ని ఛేదించే సమయంలో కురుకుమారుల ప్రతిభ తెలుపండి?
2. శ్రీకృష్ణుడు కుచేలుడిని ఏవిధంగా ఆదరించాడు?
3. అధమ, మధ్యమ, ఉత్తములను కొలిచేవారి స్థితి ఎలా ఉంటుందని కవి వర్ణించాడు?
4. 'మనుషులు' ఎందుకు భ్రమల్లో మునుగుతున్నారు?
5. 'గురువుతత్త్వం' వివరించండి.
6. యుద్ధానికి సంబంధించి దాశరథి అభిప్రాయాలను తెలుపండి.

**VII.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. అన్నదాన ప్రాముఖ్యతను తెలుపండి?
2. అష్టాంగ హృదయం ఏమని ప్రబోధిస్తుంది?
3. బొడ్డెమ్మ ఆట గురించి రాయండి.
4. "ఇంటింటికి మంటి పొయ్యి" జాతీయంలోని సామాజిక న్యాయాన్ని వివరించండి.
5. రాజాబహద్దుర్ హరిజనులపట్ల దృష్టిని తెలుపండి.
6. "తాత జాగీరు" జాతీయంలోని చారిత్రక విశేషాలు తెలుపండి.

**VIII.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

(పాఠ్యాంశ కవులు / రచయితలు)

1. నన్నయభట్టు గురించి తెలుపండి?
2. ఏనుగు లక్ష్మణకవిని గురించి తెలుపండి.
3. దాశరథి కవితాసంపుటాలను తెలియజేయండి?
4. రావి ప్రేమలత రచనలను తెలుపండి.
5. సురవరం ప్రతాపరెడ్డి సాహిత్యసేవను వివరించండి?

**IX.** ఈ కింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)

(పద్యభాగం నుండి)

1. ద్రోణుడి మిత్రుడి పేరేమిటి?
2. 'పక్షికన్ను' లక్ష్యంగా ఎవరు బాణంవేశారు?
3. సంస్కృత భాగవతాన్ని ఎవరు రచించారు?
4. కుచేలుడు శ్రీకృష్ణునికి ఇచ్చేందుకు ఏమి తీసుకవెళ్ళాడు?
5. దివ్యమైన ధనం ఏది?

6. నృసింహ శతకకర్త ఎవరు?
7. ఇద్దాసుకు పంచాక్షరిని ఎవరు ప్రబోధించారు?
8. తెలంగాణలో గొప్ప అచలగురువు ఎవరు?
9. దాశరథి ప్రసిద్ధ నినాదమేది?
10. కాలాన్ని కవి దేనితో పోల్చాడు?

**X.** ఈ కిందివానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)
(గద్యభాగం నుండి)

1. ఆచార్య రవ్వా శ్రీహరికి 'మహామహోపాధ్యాయ' బిరుదు ప్రదానం చేసిన సంస్థ ఏది?
2. సంస్కృత సాహిత్యంలో ఆది కావ్యమేది?
3. బతుకమ్మ పండుగలో ఏ పూలకు అగ్రస్థానం ఇస్తారు?
4. బతుకమ్మ పాటలోని పల్లవులు ఏవి?
5. పప్పుధాన్యాలను పొడిచేసి పెట్టే నైవేద్యాన్ని ఏమంటారు?
6. వేముల పెరుమాళ్ళు రాసిన త్రిశతి పేరేమిటి?
7. జానపదుల నోటినుండి వెలువడ్డ జాతీయం, సామెత ఎలాంటిది?
8. "లొల్లిలో లొల్లి" జాతీయం ఆధారంగా ఒక వాక్యం రాయండి?
9. బొంబాయిలో మహిళా విద్యాపీఠం ఎవరు స్థాపించారు?
10. రాజాబహద్దుర్ కాలంలో 'వృద్ధాశ్రమాలు' ఎక్కడెక్కడ కలవు?

**XI.** ఈ కిందివానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. (1×5=5)

1. బదిలీ పత్రము ఇప్పించుట గురించి కళాశాల ప్రధానాచార్యుల వారికి లేఖ వ్రాయండి.
2. మీ కళాశాల నుండి వెళ్ళిన విహారయాత్ర గురించి తల్లిదండ్రులకు లేఖ వ్రాయండి.
3. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం కొరకు జిల్లా కలెక్టర్ గారికి లేఖ వ్రాయండి.

**XII.** ఈ కింది పదాలలో **నాల్గింటిని** విడదీసి, సంధిపేరు, సూత్రం రాయండి. (4×3=12)

| | | | |
|---|---|---|---|
| 1. శాఖాగ్ర | 2. దర్శనోత్సాహి | 3. అదెట్లు | 4. ముత్యమట్లు |
| 5. నిఖిలోర్వి | 6. అత్యుత్తమ | 7. అఖిలార్థి | 8. ముద్దుసేయగ |
| 9. కురియకుండునే | 10. సొమ్మయా | | |

**XIII.** ఈ కింది పదాలలో **నాల్గింటికి** విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. (4×2=8)

| | | | |
|---|---|---|---|
| 1. ధనపతి | 2. పుత్రలాభం | 3. ముర సంహరుడు | 4. అస్త్రశస్త్రాలు |
| 5. వేయేండ్లు | 6. దివ్యబాణం | 7. ద్వారకానగరంబు | 8. ధనుర్విద్యాకౌశలం |
| 9. తల్లిదండ్రులు | 10. ఎర్రజెండ | | |

**XIV.** ఈ కింది అంశాలలో **ఒకదానిని** గురించి వ్యాసం రాయండి. (1×5=5)

1. యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం
2. తెలంగాణా చారిత్రక సాంస్కృతిక వైభవం
3. జాతీయ విపత్తులు

**XV.** ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. (5×1=5)

1. There is no substitute for hard work.
2. Maturity comes with experience not age.
3. Learn as if you live forever.
4. Don't stop when you're tired stop when you are done.
5. A poor workman blames his tools.

**XVI.** ఈ కింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5×1=5)

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో వచ్చిన ప్రక్రియ నవల. ఆంగ్లంలో 'novel' అనే పదంనుండి 'నవల' పుట్టింది. అయితే నవల పదానికి మూలం సంస్కృతంలో కనిపిస్తుందని కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి 'నవాన్ విశేషాన్‌లాతి గృహ్ణాతీతి నవలా' అంటూ 'కొత్త విశేషాలు తెలిపేది నవల'గా నిర్వచించాడు. 1872 కాలంలో నవలను 'వచనప్రబంధము' అనే పేరుతో పిలుచుకున్నారు. దీనికి సమర్థనగా కందుకూరి వీరేశలింగం 'తెలుగులో మొదటి వచన ప్రబంధమును నేనే చేసితిని' అని ప్రకటించుకున్నాడు. 'తెలుగులో తొలి నవల ఏది?' అనే విషయంలో పరిశోధకుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయి. 1872లో గోపాలకృష్ణమశెట్టి 'శ్రీరంగరాజ చరిత్రము' నవల వెలువడింది. 'శ్రీరంగరాజ చరిత్రము'లో నవలా లక్షణములు లేవనే అభిప్రాయాలతో 'రాజశేఖర చరిత్ర'నే తొలి నవలగా అందరూ అంగీకరించారు. ఈ నవలకు 'వివేకచంద్రిక' అనే మరోపేరు ఉంది. ఇది ఆంగ్లంలో అలీవర్ గోల్డ్‌స్మిత్ రాసిన 'వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డ్' అనే ప్రసిద్ధ నవలకు అనుకరణ.

రచనా కాలంలోని 'వాస్తవికాలనే జీవితాచార వ్యవహారాలను చిత్రించేది నవల' అని 'తెలుగు నవలా పరిణామం' గ్రంథంలో బొడ్డపాటి కుటుంబరావు, 'వ్యక్తుల జీవితాన్ని ప్రధానంగా తీసుకుని సాంఘిక జీవితాన్ని స్ఫురింపజేసే సాహిత్య ప్రక్రియ నవల' అని ఆర్.ఎస్. సుదర్శనం నిర్వచించారు. కథ సంఘటన చుట్టు తిరిగితే, నవల అనేక జీవితాల చుట్టు తిరుగుతుంది. కథకు సంక్షిప్తత ప్రాణమయితే, నవల విస్తృతమైన వివరణలతో నడుస్తుంది. కథ, కథావస్తువు, ఇతివృత్త నిర్వహణ, పాత్రలు, పాత్రోచిత సంభాషణలు, సంఘటనలు, సన్నివేశం, నేపథ్యచిత్రణ, మంచి ఎత్తుగడ, అర్థవంతమైన ముగింపు మొదలైన లక్షణాలతో, పద్ధతులతో నవల పఠితల్ని ఆకర్షితుల్ని చేస్తుంది.

ప్రశ్నలు

1. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి నవలను ఏవిధంగా నిర్వచించాడు?
2. 'మొదటి వచన ప్రబంధము నేనే రాసానని' ఎవరన్నారు?
3. తెలుగులో తొలి నవల ఏది?
4. 'తెలుగు నవలా పరిణామం' గ్రంథకర్త ఎవరు?
5. నవల దేనిచుట్టూ తిరుగుతుంది.

---